




కీర్తిచాటిన 'ప్రకాశం' ఇంజినీరింగ్ కళాశాల

ప్రజాశక్తి -కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ మరో కీర్తి కిరీటాన్ని అందుకున్నట్లు కరస్పాండెంట్ కంచల రామయ్య గురువారం పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్ కాలేజీల స్థాయిపై విశ్లేషణ జరిపి గ్రేడింగ్ లో ప్రకటించే కెరీర్స్ 360 మ్యాగజిన్ ఏడాది గ్రేడులను ప్రకటించింది ఇందులో తమ కాలేజీ ఎఎఎప్లేస్ గ్రేడ్ దక్కించుకొని యూనివర్శిటీలఒ సరసన చేరిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్లేస్మెంట్స్ మౌలిక సదుపాయాలు, బోధనలో ఆధునికరణ,పూర్వ విద్యార్థుల ఫీడ్ బాక్ తదితర అంశాలపై విశ్లేషణ జరిపి గ్రేడ్లు ప్రకటించినట్లు మ్యాగజైన్ నిర్వాహకులు వివరించారని రామయ్య తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో విద్యార్థులకు నాణ్యమైన విద్యను భవిష్యత్తును అందించేందుకు ప్రకాశం కషి చేస్తుందన్నారు.



ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల

వైసిపి కేరాఫ్ వెంకటగిరి..!

టికెట్ కోసం అందరూ అక్కడే క్యూ - నేదురు'మల్లి' వికసించేనా..

వైసిపిలో టికెట్స్ కావాల్సిన వారికి కేరాఫ్ అడ్రస్‌గా వెంకటగిరి నియోజకవర్గం మారింది. ఒకప్పుడు నేదురుమల్లి కుటుంబానికి కంచుకోటగా ఉన్న ఇక్కడ ఈ కుటుంబ ప్రాధాన్యత పూర్తిగా తగ్గిపోయింది. జిల్లాలో ఎవరికి సీటు అవసరం ఉన్నా వెంకటగిరి వైపు చూస్తున్నారు. వైసిపి అధిష్టానం వెంకటగిరిని చూపించి శాంతింపజేస్తుంది. ప్రస్తుతం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, పి. అనిల్‌కుమార్‌యాదవ్, మెట్టుకూరు ధనంజయరెడ్డి, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పేర్లు ముందుకొచ్చాయి. ఎవరికి వరిస్తుందో తెలియదు కాని, వెంకటగిరి చుట్టూ గిరగిర రాజకీయాలు నడుస్తున్నాయి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఒకప్పుడు రాజులేలిన చోటు, ఇప్పుడు రాజకీయం శూన్యంగా కనిపిస్తోంది. వెంకటగిరి నియోజకవర్గం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కీలకమైనది. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, నేదురుల్లి రాజ్యలక్ష్మీ, నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రాజా యాచేంద్ర, కురుగొండ్ల రామకృష్ణ వంటివారు ఎంఎల్ఎలుగా పనిచేశారు. ఇందులో నేదురుమల్లి కుటుంబం ఎక్కువ కాలం ఇక్కడ నుంచి ఉంది. ముఖ్యమంత్రి, మంత్రులుగా ఆ కుటుంబం , నుంచి పనిచేశారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తరువాత అంతటి రాజకీయ చతురత ఆయన పిల్లల్లో రాలేదు. ప్రజలతో కలవడం, వారి కోసం పనిచేయడం, వంటికి దూరంగా ఉండడంతో ఒక్క రామ్‌కుమార్‌రెడ్డి మాత్రమే అప్పుడప్పుడు ఇంటికి వెళ్లి ఆయన అనుచరులను పలకరించి వస్తున్నారు. వాకాడు స్వగ్రామం అయినప్పటికీ రిజర్వేషన్ కారణంగా గూడూరు నుంచి వెంకటగిరి నేదురుమల్లి కుటుంబం వెళ్లింది. రాజ్యలక్ష్మీ తరువాత ఆమె కుమారుడు రామ్‌కుమార్‌రెడ్డి ఇక్కడ నుంచి ఎంఎల్‌ఏగా పోటీ చేస్తారని అందరూ భావించారు. 2019 ఎన్నికల్లో వైసిపిలో చేరిన ఆనం రామనారాయణరెడ్డికి ఇక్కడ నుంచి వైసిపి టికెట్ ఇచ్చింది. వెంకటగిరి రాజాలు, నేదురుమల్లి అనుచరులు , వైసిపి నేతలను కలుపుకొని ఆయన పనిచేశారు. వైసిపి విధానాలు నచ్చక ఇటీవల ఆపార్టీ నుంచి బయటకొచ్చారు. ఇదే సమయంలో వైసిపి ఇన్‌ఛార్జ్‌గా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని నియమించింది.ఆయనకు రాష్ట్ర స్థాయి ఛైర్మన్ పదవి కూడా కట్టబెట్టారు. ఇక వెంకటగిరి వైసిపి అభ్యర్థి రామ్‌కుమార్‌రెడ్డి ఉంటారని అందరూ భావించారు. ఆయన కూడా ఇన్‌ఛార్జ్‌గా అక్కడ స్థిరపడాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పుడు టికెట్ రాదని భావించిన వైసిపి నేతలంతా వెంకటగిరి వైపు చూస్తున్నారు. నెల్లూరు నగర ఎంఎల్ఏ అనిల్‌కుమార్‌యాదవ్‌కు ఈ సారి నియోజవర్గం మార్చుతారని ప్రచారం సాగుతోంది. తన వర్గీయులు ఎక్కువగా ఉన్న వెంకటగిరి నుంచి పోటీచేస్తారని ప్రచారం సాగుతోంది. తాను నగరంలోనే పోటీ చేస్తానని అనిల్‌కుమార్ చెబుతున్నా అప్పటి పరిస్థితులు ఎలా ఉంటాయో చూడాలి. గతంలో వెంకటగిరి టికెట్ ఆశించి చివరి నిమిషంలో దెబ్బతిన్న మాజీ డిసిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి తన వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఉదయగిరి ఎంఎల్ఏ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పార్టీని వీడడంతో ఇక్కడ నుంచి పోటీచేయాలని ఆశపడుతున్నారు. మేకపాటి కుటుంబం ఇక్కడ నుంచి తమవారిని నిలబెట్టడానికి సిద్ధం కావడంతో ఆయన దృష్టి ఇప్పుడు వెంకటగిరి వైపు మళ్లిందని తెలుస్తోంది. పార్టీ ముఖ్యనేతలు, పెద్దల అభయం ఆయనకు దక్కినట్లు తెలుస్తోంది. ఆర్థికంగా బలంగా ఉంది. డబ్బులు ఖర్చుపెడుతానని చెప్పడంతో ఆయన పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో వెంకటగిరి టికెట్ ఆశించి రాకపోవడంతో టిడిపిలోకి వెళ్లిన మాజీ ఎంఎల్సి బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి నేడు వైసిపిలో చేరనున్నారు. ఆత్మకూరు టికెట్ ఆశించిన ఆయన అక్కడ వెళ్లారు. ఇప్పుడు ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతుండడంతో ఆయన వైసిపిలో చేరడానికి సిద్ధమయ్యారు. ఆయన వెంకటగిరి టికెట్ ఆశించి వస్తున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. జిల్లాలో ఎక్కడా టికెట్ దొరక్కపోతే అందరికీ కేరాఫ్ అడ్రస్‌గా వెంకటగిరి మారింది. ప్రస్తుతం నలుగురు పేర్లు వినిపిస్తుండగా, ఎన్నికల సమయానికి ఎందరు వస్తారో చూడాలి.



నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి



బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి



పి అనిల్‌కుమార్ యాదవ్



మెట్టుకూరు ధనుంజయరెడ్డి

వేసవిలో బదిలీలు నిర్వహించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి -నెల్లూరు

వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని జెట్టి శేషారెడ్డి భవన్‌లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యా రంగ, ఉద్యమ విషయాలపై చిత్తూరు, తిరుపతి, ఒంగోలు, నెల్లూరు జిల్లాల నాయకులకు యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావుఅధ్యక్షతన వర్క్‌షాపు జరిగింది. ఈ సందర్భంగా కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ సిపిఎస్ సాధన పోరాటం సందర్భంగా ఉపాధ్యాయులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీనిచ్చిందన్నారు. నేటికీ ఆ కేసులను ఎత్తివేయలేదన్నారు. 3,4,5 తరగతలు బోధించేందుకు సరిపడా టీచర్లు లేరన్నారు. 6 నుంచి 10 తగరతి వరకూ బోధించేందుకు స్కూల్ అసిస్టెంట్లు సరిపడా లేరన్నారు. ఈ నేపథ్యంలో అన్ని రకాల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నవ కోటేశ్వరరావు, తిరుపతిరెడ్డి , నాయుడు, నెల్లూరు జిల్లా నాయకులు చలపతి శర్మ, ముత్యాలరెడ్డి, చిత్తూరు జిల్లా బాధ్యులు సోమశేఖర్ నాయుడు, జివి రమణతోపాటు నాలుగు జిల్లాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

జాతీయ రహదారి పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

భారీ వర్షాలు, వరదలకు దెబ్బతిన్న జాతీయ రహదారిని మరమ్మతులు చేస్తున్న పనులను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మనుబోలు వద్ద రూ.135 కోట్ల రూపాయలతో 16వ నెం. హైవే పునర్నిర్మాణ పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 2015లో సంభవించిన వరదలకు మనుబోలు వద్ద జాతీయ రహదారి కొట్టుకు పోయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు జిల్లా అభివద్ధి సమీక్ష మండలి సమావేశాల్లో, జిల్లా పరిషత్ సమావేశాల్లో అనేకసార్లు ప్రజా ప్రతినిధులు రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం దాన్ని పెడచెవిన పెట్టిందన్నారు. అప్పటి ప్రభుత్వం కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా గత ముఖ్యమంత్రి దీనిపై దష్టి పెట్టలేదన్నారు. తాత్కాలికంగా రహదారి నిర్మించటం వల్ల ఆ ప్రాంతంలో చాలా కాలం పాటు ట్రాఫిక్ సమస్యలు ఎదుర య్యాయని, వరదలు వస్తే తాత్కాలికంగా చేపట్టిన రహదారి కొట్టుకు పోతుందని ఈ ప్రాంత ప్రజలు భయపడుతుండే వారని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులుగా రహదారి విషయాన్ని జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత స్పందించి శాశ్వత ప్రాతిపదికన ఆరు లైన్ల రహదారిగా అభివద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమావేశం నిర్వహించి త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసి దీన్ని పూర్తి చేయిం చారన్నారు. భవిష్యత్తులో కండలేరు ,కాలువలకు ఉదతంగా వరదలు వచ్చిన ఇబ్బందులు లేకుండా రీ డిజైన్ చేసి ఆరు లైన్ల రహదారిగా పునర్నిర్మాణం చేశార న్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలపై దష్టి పెడుతుందని పేర్కొన్నారు. రహదారి పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన నితిన్ గడ్కరీకి ,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంత్రి కాకాణి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ పర్యటనలో ఎన్ హెచ్ఎఐ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.



జాతీయ రహదారిని పరిశీలిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



పేదలకు వరం 'ఆరోగ్య సంజీవని రథం'

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డి పల్లి గ్రామంలోగురువారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 129 మంది గ్రామస్తులు వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 87 మందికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరంలో పలు రకాల రక్త పరీక్షలు, ఈసీజీ పలు వైద్య సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర´మంలో నాదెండ్ల సూర్యనారాయణ, నాదెండ్ల రాజా, పెండ్యాల సూర్య నారాయణ, కోట ఆనంద్ శర్మ, సంధి రెడ్డి మాలకొండయ్య, కోట ఆనంద్ శర్మ, వందల మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు :మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రానికి మర్రిపాడు క్లస్టర్ కు చెందిన రైతులు 982పొగాకు బేళ్లను రైతులువేలం కేంద్రానికి తీసుకొచ్చారు.వీటిలో 934బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.వివిధ కారణాలతో 27పొగాకు బేళ్లను తిరస్కరించారు. అధిక బరువుతో ఉన్న 21పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. వీటిలోఎన్ఎస్ 19ఎన్ బి01సి ఆర్05బి ఆర్ 02ఉన్నాయి.కిలో పొగాకు గరిష్ట ధర 200రూపాయలు కనిష్ట ధర 180 రూపాయలు. సగటు ధర197.10న మోదు కాగా, వేలం లో 11మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

డిఎస్‌పికి అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : నూతన డిఎస్‌పి రామ చంద్రయ్యని మర్యాదపూర్వకంగా గురువారం ముస్లిం డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ ముఖ్య నాయకులు కలిశారు. ఆ సంఘం నాయకులు సందానీ బాషా, ముస్తఫా, మౌల్వీ నసీర్, రఫి ఉద్దీన్ పాల్గొన్నారు.



టిప్పు సుల్తాన్‌కు నివాళి

ప్రజాశకి -నెల్లూరు : లౌకికవాది టిప్పుసుల్తాన్ 224వ వర్ధంతిని నగరంలో ని బాలాజీ నగర్ టాక్సీ స్టాండ్ వద్ద నిర్వహించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ పాల్గొని మాట్లాడారు. 16 ఏళ్ల ప్రాయంలోనే అశ్విక దళానికి సారథ్యం వహించిన ధీశాలి టిప్పు సుల్తాన్ అని కొని యాడారు. శాస్త్రసాంకేతిక రంగాలపై పరిజ్ఞానంతో తొలిసారి రాకెట్ల రూపకల్పన, ప్రయోగం చేసిన సృజనశీలి అన్నారు. ఆయన శ్రీరంగపట్నంలో బ్రిటిషర్లతో నాలుగోసారి జరిగిన యుద్ధంలో నేలకొరిగి నేటికి 224 ఏళ్లు అయిందనన్నారు. టిప్పు సుల్తాన్ త్యాగాలు మరవులేనివన్నారు. ఆవాజ్ నగర కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ఉంటే ఒకపక్క మతోన్మాద శక్తులు ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చాలని హిందూ, ముస్లిముల ఐక్యతను దెబ్బ కొట్టే విధంగా మతోన్మాద పార్టీ చరిత్ర పుస్తకాలలో ముస్లిముల పోరాట చరిత్రను తొలిగిస్తుందని విమర్శిం చారు. వీటన్నిటిపై పోరాటం చేయడానికి అందరం ఐక్యమై పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. నగర అధ్యక్షులు షేక్ ఫయాజ్ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రవూఫ్, షేక్ షఫి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



టిప్పు సుల్తాన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఎంఎస్ రాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు పుట్టినరోజు వేడుకలు గురువారం టిడిప కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు దువ్వూరి రమేష్ చంద్ర, కసుకుర్తి నవరత్నం ఉన్నారు.

మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభం



ప్రజాశక్తి -పొదలకూరు : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన పెనుశిల లక్ష్మీ నరసిం హస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నసింహ జయంతిని పురస్కరించుకొని పంచాయతీ బస్టాండు ఆవరణంలో శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ నిర్వహకులు చొప్పా వెంకటేశ్వర్లు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పొదలకూరు సిఐ సంగమేశ్వర రావు రిబ్బన్ కట్ చేసి, ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. భక్తులకు,ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిఐ సంగమేశ్వర రావుచ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసిన భక్తుడు చొప్పా వెంకటేశ్వర్లు మాట్లాడారు. దేవరం రఘురామిరెడ్డి,కె. కష్ణమ నాయుడు, ఛత్రపతి మస్తాన్, కొమ్మి వేణుగోపాల్,డి. ప్రసాద్, చిరంజీవి, కొం డారెడ్డి ,రాజేష్ శ్రీని వాసులు ,రాధాకష్ణ ,మనోజ్ పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణంలో..

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం.బ్రహ్మయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పంచా యతీ బస్టాండు ఆవరణంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలోఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోనం.బ్రహ్మయ్య మాట్లాడారు. వైసిపి నాయకులు సోమా.భాస్కర్,గంగవరపు వేణు,ఖాదర్, విజయభాస్కరరెడ్డి, హరి,వెంకీ, కండే.వాసు , వెడిచర్ల.రమణయ్య ఉన్నారు.





విరాలం అందజేస్తున్న దాత

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు

అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు భక్తులు స్పందిస్తూనే ఉన్నారు. గురువారం ముత్యాల నారాయణరెడ్డి భార్య విజయలక్ష్మి కుమారుడు అరుణ్ కుమార్ రెడ్డి రూ.5,116లు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావుకు అందజేశారు.



నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని అయ్యవారిపల్లి, బసినేనిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు రెండవ దశ పనులను గురువారం ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరతగిన పూర్తి చేయాలని సూచించారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో

'కృష్ణ చైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్

విక్రమ్ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1వ సెమిస్టర్ ఫలితాలలో కష్ణ చైతన్య కళాశాల విద్యార్థులు అన్ని కోర్సుల్లోనూ, గ్రూపుల్లోనూ యూనివర్సిటీ స్థాయిలో టాప్ మార్కులు సాధించి విజయదుందుభి మోగించారని కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి, పి. చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వారు కళాశాలలో మాట్లాడారు. తమ విద్యార్థులు బీఎస్సీ., బీ.కాం., బి. బి. ఏ., 1వ సెమిస్టర్ లో యూనివర్సిటీ సాథయిలో టాప్ మార్కులు సాధించి ఉన్నత స్థానంలో నిలిచారన్నారు. యూనివర్సిటీ స్థాయిలో అత్యంత ఫలితాలు సాధించిన విద్యార్థుల వివరాలను వారు వెల్లడించారు. బీఎస్సీ లో యూనివర్సిటీ టాపర్‌గా ఎం.జోష్ణప్రియ 99.8 శాతం. ఎస్. శిల్ప బీవీ.సమీరా 99 శాతం. కే.సాయి హారిక సిహెచ్. యామిని 98 శాతం. బీఎస్సీ లైఫ్ సైన్స్ లో యూనివర్సిటీ టాపర్ గా షేక్.ఆస్మా,షేక్. హీన సుల్తానా 99.8 శాతం. , ఆర్. సుకత 99 శాతం. షేక్ సుహేమ 98.5 శాతం. టాపర్ టి యశ్వంత్ 95 శాతం. లక్ష్మీ భవిష్య 94.5 శాతం. ఆర్ శ్రీ హర్ష 94 శాతం, బీకాంలో యూనివర్సిటీ టాపర్‌గా సిహెచ్ రోజాంజలి 98 శాతం ఓ బ్రహ్మ 94 శాతం ఎం మౌనిక టి సిరి చందన 93 శాతం మార్కులు సాధించి యూనివర్సిటీ పరిధిలో విజయ్ దుందుభి మోగించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలలో యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.ఆరుగుఉ విద్యార్థులకు 99% పైగా మార్కులు 14 మంది విద్యార్థులకు 98 శాతం పైగా మార్కులు, 78 మంది విద్యార్థులకు 95 శాతం పైగా మార్కులు 328 మంది విద్యార్థులకు 90 శాతం పైగా మార్కులు 868 మంది విద్యార్థులు 75 శాతం పైగా మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని వారు వెల్లడించారు. గణితంలో 369 మంది స్టాటస్టిక్స్ లో 16 మంది అకౌంట్స్ లో ఏడుగురు, ఫిజిక్స్ లో 9 మంది కెమిస్ట్రీలో 10 మంది బయోటిక్ లో ఆరుగురు విద్యార్థులు నూటికి నూరు మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అద్భుతాన్ని సష్టించారని హర్షం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు సాంకేతిక పరమైన అంశాలను విశదీకరిస్తూ నిరంతర పర్యవేక్షణతో ఇంతటి ఘన విజయాలను సొంతం చేస ుకోగలిగామని ఆనందం వ్యక్తం చేశారు. తమ విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో టెక్ మహేంద్ర కంపెనీకి 64 మంది ఐసాన్ కంపెనీకి 35 మంది పేస్ సెట్టర్ కంపెనీకి 12 మంది ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి పీరా చంద్రశేఖర్ రెడ్డి గార్లు డి సుధారాణి అడ్మిన్ డీన్ సి రామాంజనేయులు రెడ్డి ప్రిన్సిపల్ ఎస్ నాగయ్య వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు

సిఎం కప్‌లో ఆరు మెడల్స్

ప్రజాశక్తి-కోవూరు: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు తిరుపతి జిల్లా తారకరామా స్టేడియంలో జరుగుతోన్న సిఎం కప్ క్రీడా పోటీలలో సైతం బాక్సింగ్ క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచి రెండు సిల్వర్ మెడల్స్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ కైవసం చేసుకుని కోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నతపాఠశాల పేరును. మరింత ఇనుమడింప చేశారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థినులు వై.నమ్రత, ఎ. జయంతి సింగ్, సిల్వర్ మెడల్ సాధించారు. ఎస్‌కె ముతహార్, ఎన్.హర్షిణి, జి.వైజయంతి, పి.కీర్తనలు బ్రాంచ్ మెడల్ సాధించారు. తమను ఇంత వారిని చేసిన. గురువుల రుణం తీర్చుకున్నారు. గతంలో రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో ఇదే పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థినులు సిల్వర్, బ్రాంచ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయిలో ఈ పాఠశాలకు మంచి పేరు తెచ్చి పెట్టారు.విద్యార్థినులను బాక్సింగ్ లో మంచి నైపుణ్యం పోరాట పటిమ పెంపొందించేలా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక మంచి కషి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు తిరుపతిలో జరిగిన రాష్ట్ర సాయి సిఎం కప్ పోటీలలో. బాక్సింగ్ విభాగంలో ఆరు పథకాలు సాధించి తమ పాఠశాల పేరును మరింత ఇనుమడింప చేశారు. ఇందుకు మంచి కోచింగ్ ఇచ్చిన దేవికను. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిం మూర్తి తెలిపారు.


మెడల్స్ అందుకున్న బాలికలు


పరిశుభ్రమైన నీటిని అందించండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు పుర ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో పలువురు కామ్రేడ్ లతో కలిసి గురువారం ఆ నీటి శుద్ధి వాటర్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి నీటి శుద్ధి ప్లాంట్ నుంచి వచ్చే తాగునీరు కలుషితంగా రావడం ఎర్రగా రావడం వాసనతో రావడం ఈమధ్య కాలం నుండి ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. వాటర్ ప్లాంట్ పరిధిలో వాటర్ ప్లాంట్ కు ఉండవలసిన కెమికల్స్ ఉన్నాయా లేవా ఇక్కడ పారిశుద్ధ్యం ఎలా ఉంది సిబ్బంది పనితీరు ఎలా ఉంది అని విషయంపె వాటర్ ప్లాంట్ ను ఇవాళ పర్యవేక్షించామన్నారు. ఈమధ్య వాటర్ సరఫరా లో వాటర్ తెల్లగా వస్తున్నాయని, పురుగు మందుల వాసన వస్తుందని దానికి కారణం సరైన పద్ధతిలో క్లోరినేషన్ వాడకపోవడమే కారణమన్నారు. వేసవికాలం కలరా టైఫాయిడ్ మలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా సురక్షితమైన నీటిని అందించేందుకు ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆళ్ల హజరత్తయ్య , డివైఎఫ్ఐ నాయకులు నందా శీను, రమణయ్య, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.


ప్లాంట్‌ను పరిశీలిస్తున్న నాయకులు

ప్రతి రైతునూ ఆదుకుంటాం

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలో కురుస్తున్న వర్షాల కారణంగా పంట దెబ్బతిని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు తమ వంతు కషి చేస్తామని మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజులు పేర్కొన్నారు. గురువారం మండలంలో పర్యటించి మండల కేంద్రమైన సీతారామపురంలో రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో సరైన సమయానికి వర్షాలు పడుతూ ప్రతి చోట నీరు పుష్కలంగా ఉందని తాగు సాగునీటికి సమస్య లేదన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటకు చెందిన రైతులు పంట వివరాలను, నష్టాన్ని వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో తెలపాలని తెలిపారు. మండలంలో నష్టపోయిన రైతుల సమస్య లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లి మండలంలో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరపున ఆదుకునేలా తమంత కషి చేస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమైనా జగన్మోహన్ రెడ్డి కుర్చీని కదపలేరని రాబోయే 2024 ఎన్నికలలో వైసిపి విజయఢంఖా మోగించి వైసిపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి బలంగా ఉందని అధిష్టానం సూచించిన వ్యక్తిని భారీ మెజారి టీతో గెలిపిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివద్ధి ఆయనను మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామిశెట్టి తిరుపతయ్య, గుండుపల్లి సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డి, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: కావలిఆర్.ఎస్..ఆర్.ఇంటర్నేషనల్ హైస్కూల్ లోజరుగుతోన్న పది రోజులు ఎన్‌సిపి క్యాంపులో భాగంగా గురువారం అగ్నిమాపక దళం సిబ్బంది వారిచే ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రామ సిద్ధార్థ, ఎన్.సి.సి కాడెట్స్‌ను ఉద్దేశించి ప్రకతి వైపరీత్యాలు జరిగినప్పుడు, గ్యాస్ లీక్ కావడం, ఇతర ప్రమాదాలు సంబం ధిం చినప్పుడు ఎలా ఎదుర్కోవాలో చక్కగా వివరించారు.ఫైర్ ఫైటింగ్ సిబ్బంది ప్రయోగాత్మకంగా ఎన్.సి.సి.కాడేట్స్ చేత చేయించారు. ఫైర్ ఫైటింగ్ సిబ్బంది నిర్వహించిన మంటలను ఎలా అదుపులోకి తేవాలో చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ రోజున శిక్షణ లో భాగంగా ఫైరింగ్, డ్రిల్, యోగ లో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ సునీల్ కుమార్, ఎన్‌సిపి అధికారులు బాల బ్రహ్మచారి, సౌజన్య, శ్యాం కుమార్, ప్రదీప్, శ్రీపతి ప్రసాద్, జావిద్, ఆర్మీ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-మర్రిపాడు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు పల్లవోలు గ్రామంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ పథకాల లబ్ధి కరపత్రాలను అందజేశారు. ప్రతి ఇంటా ఎమ్మెల్యేకు అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అందించని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించారని, అలా అందించిన పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా అని ప్రజాప్రతినిధులను ప్రతి ఇంటికి పంపించి వారికి సంక్షేమాన్ని వివరించారు. సమస్యలు తెలుసుకోవడం లాంటి కార్యక్రమాలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్నే అన్నారు.పల్లవోలు సచివాలయం పరిధిలో సుమారు రూ.13.50 కోట్లు అభివద్ధి, సంక్షేమం కింద మంజూరు చేశామన్నారు. ప్రజలంతా సంక్షేమ పథకాల పట్ల సంతప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం లాంటి బహత్తర కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం గ్రామాలకు వస్తుండడంతో ప్రజలంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమాన్ని అందించడమే కాకుండా అభివద్ధి, సమస్యల పరిష్కారం కూడా చేసి చూపుతు న్నామన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాస్ నాయుడు, ఎంపిటీసీ గీత, సర్పంచ్ రమాదేవి, వైసిపి నాయకులు గంగినేని రవీంద్రబాబు, నారాయణస్వామి, శ్రీనివాసులు నాయుడు,పెగళ్ళ పాడు సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, రామ్మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎంఎల్‌ఎకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మంచి విద్యతోనే ఉన్నతస్థాయి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రతి ఒక్కరూ ఉన్నతస్థాయికి చేరాలంటే మంచి విద్యతోనే సాధ్యమవుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివద్ధి కోసం అనేక పథకాలను రూపొందించి కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ సభ గురువారం నిర్వహించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు 21వ మందికి వివిధ సంస్థలు నిర్వహించిన క్యాంపస్ ఎంపికలో ఉద్యోగ అవకాశాలు దక్కాయి. వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి అందించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చిన్న వయసులోనే మంచి సంస్థల్లో మంచి జీతాలతో ఉద్యోగాలు లభించడం అదష్టమన్నారు. తొలి జీతం అందుకున్న శు భదినం మరిచిపోలేని అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఇలాంటి అనుభూతి తాను పొందానని గుర్తు చేసు కున్నారు.సొంత కాళ్లపై నిలబడి వేలాది రూపాయల జీతం అందుకొనే అవకాశం కళాశాలల్లో క్యాంపస్ ఎంపికల ద్వారా పలు ప్రైవేట్ కంపెనీలు కల్పిస్తున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలలో 3500 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కాయన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేదికాదని ప్రస్తుతం భారతీయుల శక్తి సామర్థ్యాలను తెలివి తేటలను పలు దేశాలు గుర్తించి పెద్ద కంపెనీల్లో మన దేశం వారికి అత్యున్నత స్థానాలు కల్పించిన విషయాన్ని ఆయన వివరించారు.భవిష్యత్తుల్లో ఉద్యోగాల్లో విపరీతమైన కాంపిటీషన్ ఏర్పడను ఒదని దానిని గుర్తెరిగి విద్యార్థి దశ నుంచి ప్రావీణ్యం పెంచుకోవా లన్నారు.ఎంజీఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే మూడు మార్లు ఉద్యోగ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైసిపి మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, కంట బత్తిన రఘునాథరెడ్డి, డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, వైసిపి నాయకులు ఐ.వి.రమణారెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, సయ్యద్ జమీర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని బ్రాహ్మణపల్లిలోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నివాసంలో ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం, గుడిపాడు సచివాలయం పరిధిలో ఇటీవల మతి చెందిన ఇరువురు వాలంటీర్ల కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ద్వారా మంజూరైన రూ.10 లక్షలు నగదు చెక్కులను మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డితో కలసి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామస్థాయిలో పాలన సాగించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో వాలంటీర్లు కీలక భూమిక పోషిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నా రన్నారు. అలాంటి వారి కుటుంబాలను ఆదుకునేందుకు సైతం ముఖ్యమంత్రి చొరవ చూపుతున్నారన్నారు.గత నెల 12వ తేదీ గుడిపాడు సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తూ మతి చెందిన వాలంటీర్లు బి హైమావతి, డి.వెంగళరావు కుటుం బాలకు ఆర్థిక సహాయం అందచే యాలని ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారని, వాలంటీర్ల ఒక్కొ కుటుం బానికి ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.5లక్షల వంతున మంజూరుచే శారన్నారు.ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆ సంక్షేమ ఫలాలను అందిస్తున్న వాలంటీర్ల పట్ల కూడా బాధ్యత తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి సంక్షేమ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.అదే విధంగా చేజర్ల మండలం, యనమదాల గ్రామానికి చెందిన అక్కెం తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకో వడంతో వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైందని తెలిపారు.న రూ.10 లక్షల చెక్ ను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఆయా మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

బీచ్ రిసార్ట్ ఎందుకు మూత వేశారు..?

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం బీచ్ రిసార్ట్ ఎందుకు మూత వేశారు అని టిడిపి కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో రూ.12 కోట్ల నిధులతో పర్యాటక రంగం అభివృద్ధి చేసిన ఘనత తమ సొంతం కాదా అని గురువారం రామతీర్థం పర్యాటక కేంద్రం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రసన్న కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా ఏమి సాధించారో చెప్పాలి అని రామతీర్థం బీచ్ రిసార్ట్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేసిగత ప్రభుత్వంలో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శాసనసభ్యుడిగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కోవూరు నియోజవర్గంలో మైపాడు, రామతీర్థం వద్ద దాదాపు 12 కోట్ల నిధులతో పర్యాటక రంగం అభివద్ధి పనులు చేశారన్నారు. మీ హయాంలో ఏమి సాధించారో చెప్పాలి అని ఛాలెంజ్ చేశారు.రామతీర్థం బీచ్ రిసార్ట్ దాదాపు 5 కోట్ల రూపాయల నిధులతో సుందరంగా నిర్మాణం చేస్తే నేడు నాలుగు సంవత్సరాలుగా ఎందుకు పనికి రాకుండా తాళం వేసి నిరుపయోగంగా ఉంచడం ఈ ప్రభుత్వ అసమర్థ తను తెలియచేస్తోందని తెలిపారు.ఉపాధికోసం ఉపయోగపడే శాశ్వత కట్టడాలు ఎలానూ కట్టించాలని వారు కనీసం కట్టించిన వాటిని అయినా ఉపయోగంలోకి తెచ్చి నలుగురుకీ ఉపాధి అవకా శాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఇన్ని కోట్ల ప్రజాధనం నిరుపయోగంగా వదిలేయడం ఈ శాసనసభ్యుడికి ఎందుకు కనిపించడంలేదని దుయ్యబట్టారు. వెంటనే ఈ బీచ్ రిసార్ట్‌ని ఉపయోగంలోకి తీసుకు రావాలని ఛాలెంజ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కష్ణ చైతన్య,మాజీ సర్పంచ్ చిమట వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీహరి. కోట గోపి, పకీర్‌రయ్యా, గోవింద్ ,ప్రభాకర్, రాగాల శరణ్ పాల్గొన్నారు.


సెల్ఫీ తీస్తున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సుహాసిని స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాబట్టి వేసవి శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, రెస్ట్ ఆఫ్ ఇండియా క్రీడాకారులు ఆర్టీసీ శ్రీనివాసులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు దాసరి విజయ్ కుమార్ పాల్గొని శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కైలాసం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు వినియోగించుకొని క్రీడల్లో పాల్గొని మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దడాత్వాన్ని పొందాలన్నారు. ఈ శిక్షణ శిబిరానికి తమ వంతు సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్ర మంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు, కబడ్డీ కోచ్ వెంకటకష్ణ, పీఈటి అరోరా, క్రీడాకారులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న నాయకులు

ఘనంగా టిప్పు సుల్తాన్ వర్ధంతి

ప్రజాశక్తి-కోవూరు: ఆవాజ్ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో కోవూరు మందబయలు సెంటర్లో సీతాపోలయ్య ఆఫీసులో టిప్పు సుల్తాన్ 224వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె చాంద్ బాషా మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ మైసూరు రాజుగా ఉన్నప్పుడు బ్రిటిష్ వారికి చెమటలు పట్టించినటువంటి ఒక గొప్ప నాయకుడు అని అన్నారు.కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఎస్‌కె బాబు, ఖాదర్ బాషా, అప్రోచ్, ఖాదర్ బాషా, కరీముల్లా, కాలేషా, రసూల్, సర్దార్ అహ్మద్ పాల్గొన్నారు.


కోవూరులో

బుచ్చిరెడ్డిపాలెం: ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ టిప్పుసుల్తాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ లర్పించారు.కార్యక్రమంలో ఆవాజ్ మండల అధ్యక్షుడు షేక్ జక్రియ, జిల్లా కమిటీ సభ్యులు జానీ భాయ్, సభ్యులు షబ్బీర్ భాయ్, షేక్ షబ్బీర్, ప్రజా సంఘాల నాయకులు జొన్నల గడ్డ వెంకమరాజు, గండవరపు శ్రీనివాసులు, సిఐటియు నాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు .


బుచ్చిలో

ఉదయగిరి: భారతదేశం మొదటి స్వాతంత్ర సమరయోధులు టిప్పు సుల్తాన్ వర్ధంతిని అవాజ్ మండల కమిటీ ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మండల ఆవాజ్ కమిటీ సభ్యులు నాయబ్ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. తొలుత టిప్పు సుల్తాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫరీద్దీన్ బాషా, సిఐటియు నాయకులు తిరుపతయ్య పాల్గొన్నారు.


ఉదయగిరిలో

లబ్ధిదారులతో సమావేశం

ప్రజాశక్తి-సీతారామపురం: పేదలందరికి ఇల్లు నిర్మాణంలో భాగంగా పొలం గారి పల్లి గ్రామంలో పేదలకు ఇచ్చిన ఇంటినివేశన స్థలాల లబ్ధిదారులతో ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, హౌసింగ్ ఎఈ రామకష్ణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొలంగారి పల్లి పంచాయతీ లో జగనన్న ఇళ్ల నిర్మాణాలకు పట్టాలు పొందిన 68 మంది లబ్ధిదారులకు ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు డీఆర్‌డీఏ ద్వారా రూ.35 వేల రుణం ఇస్తుందన్నారు. ఇసుక, సిమెంట్, మెటీరియల్ ప్రభుత్వమే అందించి ఇల్లు కట్టించడంతో అద్దె ఇళ్ల అవస్థలు తీరుతా యన్నారు. పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇల్లు మొదలు పెట్టే విధంగా చూడాలని వాలంటీర్లు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చెన్న రాయుడు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ చిన్నయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.



ఎంపికైన అభ్యర్థులు


హెటెరో లాబ్స్‌కు 15మంది ఎంపిక

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన హెటెరో లాబ్స్ క్యాంపస్ ప్లేస్ మెంట్స్‌లో 15 మంది ఎమ్మెస్సార్ విద్యార్థులు ఎంపికయ్యారు. జూని యర్ కెమిస్ట్, జూనియర్ ఆపరేటర్, జూనియర్ ఆఫీసర్, క్వాలిటేటివ్ అస్సూరెన్సు/ క్వాలిటేటివ్ కంట్రోల్ డిపార్ట్మెంట్‌లలో పోస్టులకు హెటెరో లాబ్స్ కంపెనీ ప్రతినిధులు ఈ ఎంపికలు నిర్వహిం చారు. 100 మంది విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరయ్యారు. రాత పరీక్ష, హెచ్‌ఆర్ రౌండ్ నిర్వహించి చివరగా 15 మంది ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి వార్షిక వేతనం రూ.2.68 లక్షలుగా ఉంటుం దని, ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్‌లోని ఏపిఐ మాన్యుఫాక్చరింగ్ యూనిట్స్ లో పని చేస్తారని కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి తెలిపారు. ఎంపికైన విద్యార్థు లకు నియామక పత్రాలను కంపెనీ ప్రతి నిధులు అందజేశారు. కార్యక్రమంలో హెటెరో లాబ్స్ హెచ్‌ఆర్ సీమోను, అధ్యాపకులు మహ్మద్‌హుస్సేన్, మౌనిక, అపర్ణ, పాల్గొన్నారు.


సన్మానించిన దృశ్యం

సింహాద్రి, భవానిలకు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం నిర్వాహకులు డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు, భవాని లను ఉదయగిరి నియోజకవర్గం జైగౌడ ఉద్యమసంఘం అధ్యక్షులు మాల్యాద్రి గౌడ్ వారి మిత్రబందం గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ 10 రోజుల క్రితం కలిగిరిలో మూగ చెముడుతో తనవారి నుండి తప్పిపోయి తిరుగుతున్న పెద్దమ్మను చేరదీసి ఆదరించి తనవారితో కలిపిన విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న తాము ఆదరణ కేంద్రం వచ్చామని, సింహాద్రి భవాని ల సేవను చూసి సంతోషంతో వారిని అభినందిం చామన్నారు. అనంతరం అనాథలందరికి భోజనం ,దుప్పట్లు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ సింహాద్రి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రంలోని సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


జడ్జిని సన్మానిస్తున్న దృశ్యం

జూనియర్ సివిల్ జడ్జికి సన్మానం

ప్రజాశక్తి-కావలి: కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా నూతనంగా ఛార్జి తీసుకున్న జడ్జి వరలక్ష్మిని ప్రముఖ న్యాయవాది, మాజీ ఎజిపి టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు పొట్లూరుశ్రీనివాసులు గురువారం జడ్జి ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి, పూల బొకే అందజేసి, సత్కరించారు. ఈ సందర్భంగా పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ జడ్జి వరలక్ష్మి త్వరితగతిన కేసు లను పరిష్కరించి, ప్రజలకు మేలైన న్యాయ సేవలను అందిం చాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో న్యాయవాదులు పి.వి. రాఘవరావు, జోసెఫ్, కోమలి, యూనిస్, సిబ్బంది కోటా శ్రీనివాసులు, పి.విజయ్ కుమార్, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఫారెస్ట్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-వరికుంటపాడు: తెల్లరాయి అక్రమ తరలింపు సమాచారంతో తమ సిబ్బందితో మెరుపు దాడులు చేపట్టి వాహనంకు 20 వేలు జరిమానా విధించారని ఉదయగిరి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని తూర్పు బోయమడుగుల , అలివేలు మంగాపురంలో యార్డు నుంచి క్వారీలోకి ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న వాహ నాన్ని పట్టుకొని 20 వేలు పెనాల్టీ వేశామని తెలి పారు. ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఉచితంగా కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ బోగోలు వారి సహకారంతో జరిగిన ఉచిత ఐ క్యాంపులో 14 మందికి కళ్ళ ఆపరేషన్ చేయాలని డాక్టర్ తెలిపారు. వారిలో ఐదుగురికి ఆపరేషన్ చేయించుకు ంటానికి గురువారం జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఐదు మంది పేషెంట్లకు లలిత ల్యాబ్, బోగోలు పులి వెందల సుబ్బారాయుడు సహకారంతో రక్త పరీక్షలు చేయించి నెల్లూరు హాస్పిటల్ కు ఆపరేషన్ చేయించడానికి పంపించినట్లు బత్తుల రవి పేర్కొన్నారు.


సరుకులు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం నివాసులు కాసుల.సురేష్ - శ్రావణి దంపతులకుమార్తె కాసుల లాస్య పుట్టినరోజు సందర్భంగా గురువారం ముసునూరు వినాయక కాలనీలో ఉంటున్న పుట్టు వికలాంగులు అంకమ్మ రావు, శ్రీనులకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, సంయుక్త సేవాసంస్థసభ్యుల సహకారంతో మం దుల ఖర్చులకు వెయ్యి రూపాయలను సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అందజేశారు.


వినతిపత్రం అందజేసిన దృశ్యం

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి: తాలుకా పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు కావలి అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఆర్. జగజ్జీవన్‌రామ్, కావలి సబ్ ట్రెజరీ అధికారి, వి.సంపత్‌లను గురువారం సమావేశమై పెన్షనర్ల పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా పెన్షనర్లు,ఈకెవైసి పక్రియను ఈ నెల 10 వ తేదిలోగా చేసుకోవలెనని చర్చించారు. కార్యక్రమంలో మొఘల్ శిరాజ్ బేగ్, మాజీ ప్రధాన కార్యదర్శి,షేక్ ఖాదర్ బాషా, వి.రోశయ్య, తేళ్ల అశోక్ కుమార్ పాల్గొన్నారు.